KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...






Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :55 | శనివారం , 25 జనవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-


# అవగాహన ఒప్పందాలు..
# నిజమైన పెట్టుబడులా?



- దావోస్ ధమాకా!..
- దావోస్‌లో తెలంగాణకు జాక్‌పాట్..
- దావోస్ నుంచి తెలంగాణకు పెట్టుబడుల వరద...
- అమెజాన్‌తో బిగ్ డీల్.. తెలంగాణలో రూ.60 వేల కోట్ల ..
- రూ.1.78 లక్షల కోట్లు..దావోస్ టూర్ గ్రాండ్ సక్సెస్.. వేల ఉద్యోగాలు..

(శ్రీధర్ యాలాల - సీనియర్ జర్నలిస్ట్, రాజకీయ విశ్లేషకులు)

అని గత నాలుగు రోజులుగా కొన్ని మీడియా సంస్థలు ఉదరగోడుతున్నాయి. ఇంకేముంది తెలంగాణ రాష్ట్రం ముఖచిత్రం మారిపోతుంది అని సంతోషపడిపోతున్నారు కొందరు. మీకంటే ఎక్కువ పెట్టుబడలను తీసుకొచ్చామని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వాళ్ళు బీఆర్ఎస్ మీద దుమ్మెత్తి పోస్తుంటే, ఇక్కడ కంపెనీలతో అక్కడికి వెళ్ళి అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం ఏంటి అని, ఆల్రెడీ కొన్ని కుదుర్చుకున్న కంపెనీలతో మళ్ళీ మళ్ళీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటున్నారని బీఆర్ఎస్ కౌంటర్ ఇస్తుంది.

సరే రాజకీయ నాయకులు ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం పరిపాటే. కానీ మనం ఆలోచించాల్సింది ఏంటంటే నిజంగానే అన్ని లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయా? అందులో వాస్తవం ఎంత? నిజంగా ఈ అవగాహన ఒప్పందాలు కార్యరూపం దాలుస్తాయా? గత పదేయేండ్ల లో దావోస్ లో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల కార్యరూపం దాల్చే రేటు ఎంత అన్నది ఒక్కసారి మనం విశ్లేషించుకోవాలి.

2లో




## దిల్‌రాజు ఇంట్లో ముగిసిన సోదాలు..

### కీలక అంశాలు వెలుగులోకి



2లో

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో ఐటీ సోదాలు ముగిశాయి. నాలుగు రోజుల పాటు దిల్ రాజు నివాసంలో సుదీర్ఘంగా తనిఖీలు చేసిన ఐటీ అధికారులు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఐటీ సోదాలు ముగిసిన తర్వాత దిల్‌రాజును శ్రీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కార్యాలయానికి తరలించారు. దిల్ రాజు ప్రొడక్షన్స్ కార్యాలయాల్లోనూ సోదాలు నిర్వహిస్తున్నారు. రెండేళ్లుగా నిర్మించిన చిత్రాల వ్యయం, ఆదాయాలపై ఆరా తీస్తున్నారు.నాలుగు రోజుల పాటు జరిగిన ఐటీ సోదాల్లో కీలక అంశాలను గుర్తించారు. వచ్చిన లాభాలకు కట్టిన ట్యాక్స్‌కు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. అలాగే సంక్రాంతికి వచ్చిన సినిమాల కలెక్షన్లపై ఐటీ అధికారులు ఫోకస్ పెట్టారు.

## పీఎంఏవై కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి



2లో

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని సీఎం తెలిపారు. పీఏఎంవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ -4: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్-5: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-6: ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-8: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- 9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు.

## మర్లబడుతున్న తెలంగాణ

### - హరీశ్‌రావు



2లో

గ్రామసభల్లో తెలంగాణ ప్రజలు మర్లబడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. గ్రామ సభలు రణసభలుగా మారాయంటేనే.. కాంగ్రెస్ సర్కార్ ఫెయిల్యూర్‌కు నిదర్శనం అని హరీశ్‌రావు చెప్పారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామసభలో మాజీ సర్పంచ్ నాగరాజు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం బాధాకరం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు లేదని ములుగు జిల్లా బుట్టాయిగూడెంలో కుమ్మరి నాగయ్య అనే దళిత రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడటం మనస్సు కలిచివేసింది. గ్రామ సభల్లో జరుగుతున్న ఇలాంటి వరుస ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. తన చావుతోనైనా అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వాలని అధికారులకు చెబుతూ పురుగుల మందు తాగి, ఆసుపత్రి పాలైన ఆ రైతన్న దుస్థితికి ప్రభుత్వమే కారణం అని హరీశ్‌రావు మండిపడ్డారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై టమాటాలు, కోడి గుడ్లతో దాడి



గ్రామ సభలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై టొమాటోలతో కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారు. ఈ ఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్ గ్రామ పరిధిలో జరిగింది. కమలాపూర్లో గ్రామసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌషిక్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల జాబితాపై అధికారులను ఎమ్మెల్యే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఎటువంటి అభివద్ది జరగలేదని కౌశిక్ రెడ్డి అన్నారు. దీంతో కౌశిక్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ కార్యకర్తలుటామాటాలు, కోడి గుడ్లతో దాడి చేశారు. అప్రమత్తమైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గన్ మెన్లు ఆయనను వేదిక మీద నుంచి పక్కకు తీసుకెళ్లారు. అక్కడే ఉన్న పోలీసులు ఇరు వర్గాల కార్యకర్తలు, నాయకులను చెదరగొట్టారు.



2లో

## నేటిమాట

వైఫల్యంతో వెనుదిరిగేవారు కొందరు, పట్టుదలతో అక్కడి నుంచి మొదలు పెట్టేవారు కొందరు, చివరికి ఎక్కడ ముగించామన్నదే ముఖ్యం.



-బ్రూస్లీ

## మీర్ పేట్ మహిళ హత్య కేసులో

### పోలీసుల చేతికి కీలక ఆధారాలు..!




2లో

## కొత్త కంపెనీల సంగతి దేవుడెరుగు..

### ఉన్న కంపెనీలు పోకుండా చూడండి - కేటీఆర్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ చదివిన పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఉండాలనే ఉద్దేశంతో.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీ కంపెనీల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికే ఐటీ కంపెనీలను పరిమితం చేయకుండా.. ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా విస్తరించింది. అలా వేల మంది ఇంజినీరింగ్ స్టూడెంట్స్‌కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించింది బీఆర్ఎస్ ప్రభుత్వం.

అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ కంపెనీలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ద్వితీయ శ్రేణి నగరాల్లో ఏర్పాటైన ఐటీ హబ్‌లకు రేవంత్ సర్కార్ కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు. అసలు ఆ హబ్‌లను పట్టించుకోవడం లేదు. దీంతో ఐటీ ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేటలోని ఐటీ హబ్‌కు ఇంటర్‌నెట్ సేవలు నిలిచిపోయాయి. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో నెట్ ప్రొవైడర్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు.



3లో

# అవగాహన ఒప్పందాలు.. నిజమైన పెట్టుబడులా?

(శ్రీధర్ యాలాల - సీనియర్ జర్నలిస్ట్, రాజకీయ విశ్లేషకులు)

అంతకు ముందు అసలు ఈ దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అంటే ఏంటి? అది ఎలా మొదలు పెట్టారు, ఎప్పుడు మొదలు పెట్టారు? దాని ముఖ్య ఉద్దేశ్యం ఏంటి? ఎవరెవరు ఇందులో పాల్గొనవచ్చు?

## దావోస్ సమావేశాలను వరల్డ్ ఎకానమీ ఫోరమ్ ఏంటి?

దావోస్ సమావేశాలను వరల్డ్ ఎకానమీ ఫోరమ్ , ప్రభుత్వేతర సంస్థలు సంయుక్తంగా 1971 జనవరి 24న స్విట్జర్లాండ్‌లో స్థాపించాయి. గత ఐదున్నర దశాబ్దాలుగా ప్రతి సంవత్సరం జనవరి చివరి వారంలో స్విట్జర్లాండ్‌లోని దావోస్ ప్రాంతంలో గ్లోబల్ ఎజెండాతో ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లపై నిర్ణయాలు తీసుకోవడం జరుగుతూ వస్తున్నది. అయితే ఇక్కడ ప్రభుత్వ ప్రైవేటు సహకారం కోసం లాబీయింగ్ చేయడం జరుగుతుంటుంది. ఈ సంవత్సరం జనవరి 20 నుండి 24 వరకు దావోస్‌లో ఈ సభలు జరుగుతున్నాయి.

దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (%ఔజుఖీ%) ప్రస్తుత ప్రపంచ ఆర్థిక మరియు సామాజిక సవాళ్లను చర్చించడానికి వ్యాపార నాయకులు, రాజకీయ నాయకులు మరియు జర్నలిస్టులను సంవత్సరానికి ఒకసారి ఒకచోట చేర్చుతుంది. ఇది వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ యొక్క వార్షిక సమావేశం మరియు సాధారణంగా జనవరిలో స్విట్జర్లాండ్‌లోని దావోస్ స్కీ పట్టణంలో జరుగుతుంది. ప్రపంచ దేశాల ప్రభుత్వాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చనీయమైన అంశాలను దావోస్ సభలలో చేర్చడం జరుగుతుంది. ఈ సమావేశాల లక్ష్యాలు కూడా ప్రపంచ ప్రాంతీయ, పరిశ్రమల ఎజెండాలను రూపొందించడం కోసమే. వ్యాపార, రాజకీయ ప్రతినిధులను, విద్యావేత్తలను, సమాజంలోని ఇతర నాయకులను ఈ సమావేశాలలో భాగస్వాములు అయ్యేలా చూస్తున్నారు. అందువలన ఈ సభలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్లను ఆయా దేశాల రాజకీయ ప్రతినిధులను ఆకర్షిస్తుంటాయి.

అయితే ఈ సమావేశంలో పాల్గొనే ప్రతినిధులందరూ.. ఎవరి ప్రయాణాల ఖర్చులు వారే భరించాల్సి ఉంటుంది. ప్రవేశ, ఇతర వ్యయాల రుసుములు కూడా చెల్లించాల్సి ఉంటుంది.

స్థూలంగా ఈ సమావేశాలు తమ పెట్టుబడులకు నూతన మార్గాల ప్రదేశాల అవకాశాలను వెతుక్కుంటాయి. ఆయా దేశాల ప్రభుత్వ ప్రతినిధులు తమ తమ ప్రాంతాలలో పెట్టుబడి పెడితే అనేక రాయితీలతో సౌకర్యాలను సమకూరుస్తామని వివిధ కార్పొరేట్ సంస్థలను ఆహ్వానిస్తుంటాయి. తాము కల్పించే సౌకర్యాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్, బ్రోచర్ల ద్వారా సమావేశాల ద్వారా ప్రైవేటు ప్రభుత్వ ప్రతినిధుల మధ్య చర్చలు జరుపుతుంటారు. కొంచెం అటూ ఇటుగా షరతులు ఆమోదం అయితే ఈ మేరకు అవగాహన ఒప్పందాల ను చేతులు మార్చుకుంటారు.

## అవగాహన ఒప్పందాలు కార్యరూపం దాలుస్తాయా?

ఈ తరుణంలో మనం గమనించవలసిన విషయం, అర్థం చేసుకోవాల్సిన విషయాలు కొన్ని ఉన్నాయి. ఇవి కేవలం అవగాహన ఒప్పందాలు మాత్రమే. అవి నిజమైన పెట్టుబడులు కాదు. ఒక కంపెనీ పెట్టుబడి పెట్టాలి అంటే ఆ రాష్ట్రం యొక్క స్థితిగతులు, శాంతి భద్రతలు, మౌలిక సదుపాయాలు ముఖ్యంగా ప్రభుత్వాలు కల్పించే రాయితీల మీద ఆధార పడి ఉంటుంది. అవగాహన ఒప్పందాలు చేసుకున్నంత మాత్రాన ఆ కంపెనీలు పెట్టుబడులు పెడుతాయి అని నమ్మడం మన మూర?త్వమే అవుతుంది. ఈ అవగాహన ఒప్పందాలు కార్యరూపం దాల్చడానికి ఒక సంవత్సం పట్టవచ్చు, లేక రెండు లేదా 3 సంవత్సారలు కూడా పట్టవచ్చు. ఒక్కొక్క సారి అసలు పెట్టుబడులె పెట్టాకపోవచ్చు.

గత పది యేండ్ల నుంచి దావోస్ సదస్సుకు తెలంగాణా ప్రభుత్వ ప్రతినిధులు పోతున్నరు. వస్తున్నరు. మరి ఈ పదేళ్ళలో దావోస్ లో చేసుకున్న ఎన్ని ఎంఓయూ లు పెట్టుబడులుగా వచ్చాయో అడిగితే సమాధానాలు ఉండవు. ఈ అవగాహన ఒప్పందాల కార్యరూపం దాల్చే రేటు తెలంగాణ రాష్ట్రంలో కేవలం 20% మాత్రమే ఉంది. నిన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ 15 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు జరిగాయని అందులో 60% శాతం వరకు కార్యరూపం దాల్చేందుకు కృషి చేస్తానని చెప్పాడు. మన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇవి కేవలం అవగాహన ఒప్పందాలు మాత్రమే అని వారు నిజంగా పెట్టుబడులు పెట్టాలి అంటే వారు రాష్ట్రానికి వచ్చి టెండర్ లో పాల్గొనాలని చెప్పాడు.. అంటే.. మనం అర్థం చేసుకోవచ్చు ఇవి నిజమైన పెట్టుబడులు కాదు అని.

వీళ్ళు అక్కడికి పోతున్నది విధానాల సాధ్యాసాధ్యాల గురించి చర్చించడానికా, సైద్ధాంతిక బోధనలు వినడానికా, నిధులు తేవడానికా, తెలంగాణా రాష్ట్రాన్ని పెట్టుబడుల స్వర్గంగా అమ్మడానికా? ఇవన్నీ కూడా ఉన్నాయా? ఇంకేమి లక్ష్యాలతో వెళుతున్నారు? జాతీయ అభివృద్ధి మండలి వగైరా సమావేశాలను కూడా అప్పుడప్పుడు ఎగ్గొట్టే వారు సైతం క్రమం తప్పకుండా ఈ వార్షిక సమావేశాలకు మాత్రం పోవడానికి అక్కడున్న ఆకర్షణ ఏమిటి?

## పెట్టుబడులు తెస్తున్నట్లు ఫొటోల్లో ఫోజులు

దావోస్ పది వేల మంది స్థిర నివాసులు ఉండే ఒక చిన్న గ్రామం. యేటా ఇక్కడ ప్రపంచ వాణిజ్య వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) పేరిట ఒక ప్రైవేటు సంస్థ నిర్వహించే సమావేశాలకు వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు హాజరు అవుతుంటారు. కీర్తి యావ ఉన్నవాళ్ళు, వ్యాపార సంబంధాలు పెంచుకోవడానికి పోతుంటారు. మన దేశ ప్రభుత్వ నాయకులు పెట్టుబడులు తీసుకురావడానికి పోతున్నాము అంటారు. లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు అయినట్లు అక్కడ నుంచే ఫోటోలు పెడతారు. ఇంటికి వచ్చినాక ఆ ఒప్పందాలు ఏవి ప్రజలకు చూపెట్టరు. ఇక్కడి వ్యాపారవేత్తలు, ఇక్కడి పాలకులు అక్కడికి పోయి ఏవో కాగితాలు మార్చుకుంటున్నట్లు పోజులు ఇచ్చి వస్తారు. ప్రజా ధనం కోట్లు ఖర్చు పెడతారు.

ఆంధ్ర భోజనం, తెలంగాణా భోజనం అంటూ అటు నుండి పోయే వ్యాపారవేత్తలను పిలుచుకుని రావడానికి కొందరు వ్యక్తులను, సంస్థలను నియమించుకుని, వాళ్ళు 'భోజనానికి' వస్తే నాయకులు ఫోటోలు దిగి పంపిస్తున్నారు. మన దేశం నుండి కొన్ని ప్రధాన రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఇదొక వార్షిక విహారయాత్రగా మారింది. వ్యాపారవేత్తల సమావేశాలకు వెళ్లి మన నాయకులు అడుక్కునే బొచ్చెలు పట్టుకునే ఖర్మ ఎందుకు పట్టింది?

## ప్రజాధనం వృథా.. మీడియా కూడా వంత పాడుతుంది

దావోస్ లో ఉన్న ఆకర్షణల మీద మీడియాకు అతి చేస్తుంది. ఎందుకు అంటే ప్రతి ప్రభుత్వం మీడియాని కూడా వెంట పెట్టుకొని వెళ్తుంది. వాళ్ళు అక్కడి కవరేజ్ కోసం కోట్ల రూపాయలను మీడియాకు అప్పజెపుతున్నారు. మొన్న వార్తల్లో చూశాం పక్కనున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం న్యూస్ 18 అనే మీడియా సంస్థకు 75 లక్షలు ముట్టజెప్పింది దావోస్ పర్యటనను కవర్ చేయడానికి అని. ఒక్క సంస్థకు అంతా ముట్ట జెప్పారు అంటే, ఇక్కడ ఉదరగొడుతున్న తెలుగు మీడియాకు ఎంత ముట్ట జెప్పారో అర్థం చేసుకోవచ్చు.

ఢిల్లీకి ఎన్నిసార్లు పోయింద్రు అని, కాళు ్ళ మొక్కిండా, చేతులు పట్టుకున్నాడా అని విశ్లేషించే మీడియా అదేమి విచిత్రమో దావోస్ గురించి మాత్రం ప్రజల గొంతుకలుగా మారలేదు. దావోస్ సమావేశాలకు వెళుతున్న వాళ్ళతోటి, వెళ్లి వచ్చినవాళ్లను అడిగి ప్రజలకు సమాచారం ఇచ్చే అవకాశం మన మీడియా అందిపుచ్చుకోవడంలేదు. 2024-2025 లో దావోస్ పర్యటనకు దాదాపుగా 25 కోట్లు ఖర్చు పెట్టినట్టు తెలుస్తుంది.

ఇప్పుడు 2024%-%-25లో రూ.12.30 కోట్లు ఖర్చుకు విడుదల చేసినట్లు వార్తలు చూస్తున్నాం. దాదాపు 7-8 సంవత్సరాల నుంచి తెలంగాణా రాష్ట్రం తరఫున ఒక బృందం ఈ సమావేశాలకు పోతున్నది. ఆ ఖర్చులు, జమ బందీ ఎంత అనేది ఒక అంశం కాగా ఒక బృందం ప్రతి యేడు పోవడంవల్ల తెలంగాణ ప్రజలకు ఒరిగింది ఏమిటి అనే ప్రశ్న మిగిలింది. ఆసక్తికరంగా, ఒక తెలంగాణా అధికారి మాత్రం ఈ ప్రభుత్వ బృంద యాత్రలో కీలకపాత్ర వహిస్తున్నాడు. బహుశా, ఈ అధికారికి ఆదిలాబాదు పట్టణం ఎక్కడ ఉందో, ఎట్లా ఉందో తెలియకపోవచ్చు కాని దావోస్ మాత్రం పూర్తిగా తెలిసి ఉంటుంది. ప్రభుత్వం మారినా అయన పదవి మారకపోవడానికి ప్రధాన కారణం ఆయనకు ఇక్కడ ఉన్న పరిచయాలే. అపరిచిత వాతావరణంలో జరిగే సమావేశాలలో అన్నీ దగ్గర ఉండి చూసుకునే సత్తా ఉంది కనుక అయన జీవితకాలం ఇదే పని మీద ఉన్నా ఆశ్చర్యపోనక్కరలేదు.

## పెట్టుబడులు దావోస్ నుంచే వస్తాయా?

మన దేశంలో పెట్టుబడులు సమకూరవా? ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో తలసరి ఆదాయం పెరిగింది అది దాదాపు రూ.3.93 లక్షలు అయ్యింది. మరి, ఈ ఆదాయం ఎక్కడకు పోతున్నది? ఇది పెట్టుబడిగా మారుతున్నదా? తెలంగాణ ప్రభుత్వం సొంత గడ్డపై ఉన్న 'డబ్బుల' మూటలను ఎందుకు విస్మరిస్తున్నది? తెలంగాణ రాష్ట్రం 2011%-%-12 నుంచి 2023-24 మధ్య సాధించిన స్థూల వస్తు, సేవల ఆదాయం కూడితే రూ.104 లక్షల కోట్లు వచ్చింది. 2024--25లో స్థూల రాష్ట్ర ఆదాయం అంచనా రూ.15,67,324 కోట్లు. ఇంత ఆదాయం ఉన్నది అని ఘనంగా చెబుతున్న ప్రభుత్వాధినేతలు దీనినే పెట్టుబడిగా ఎందుకు మలచడం లేదు? ఈ సంపద పెట్టుబడిగా మారకుండా ఎక్కడికి పోతున్నది? ఇందులో కేవలం 1 శాతం పెట్టుబడిగా తిరిగి వస్తే, ప్రభుత్వం ముందట ఉండే డబ్బు మూట విలువ దాదాపు రూ.1 లక్ష కోట్లు.

తెలంగాణ ప్రజల మధ్య ఉన్న ఇటువంటి సొమ్మును పెట్టుబడిగా మార్చే ఆలోచన చేయకుండా విదేశాలకు వెళ్ళడం సమంజసనీయంగా లేదు. ప్రతి యేటా సృష్టిస్తున్న సంపద, పెరుగుతున్న ఆదాయం పెట్టుబడిగా తిరిగి వస్తున్నదా? వస్తే పెట్టుబడుల కొరకు ప్రభుత్వాధినేతలు ఇంతగా వెంపర్లాడే పని ఉండదు కదా. జీడీపీ లెక్కలు నిజమైతే, వస్తున్న ఆదాయం మొత్తం కాకపోయినా కొంతైనా పెట్టుబడిగా మారాలి. మారుతున్నట్లు లేదు. ఎక్కడికో తరలిపోతున్నట్టున్నది.

## ఇక్కడే సదస్సులు ఎందుకు పెట్టడం లేదు?

పెట్టుబడుల కోసం దావోస్ దాకా ఎందుకు వెళ్ళడం? హైదరాబాద్ లోనే ఇన్వెస్ట్మెంట్ సమీట్ ఏర్పాటు చేసి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పారిశ్రామిక వేత్తలను పిలిచి ఇక్కడి పరిస్థితులను కళ్ళారా చూపించడం, మౌలిక సదుపాయాల గురించి, మనం ఇచ్చే రాయితీలను వివరించడం వల్ల పెట్టుబడుల కార్యరూపం యొక్క రేట్ అన్నది 90% ఉంటుంది. గుజరాత్ రాష్ట్రం ప్రతి ఏటా వైబ్రెంట్ గుజరాత్ పేరిట ఇన్వెస్ట్మెంట్ సమీట్ ఏర్పాటు చేస్తుంది. దావోస్ కన్నా ఈ ఇన్వెస్ట్మెంట్ సమీట్ వాళ్ళ గుజరాత్ రాష్ట్రంలో పెట్టుబడులు ఎక్కువగా వచ్చాయి.

ఇప్పటికైనా పాలకులు పెట్టుబడుల కోసం దావోస్ కి కాకుండా హైదరాబాద్ లో నే ఇన్వెస్ట్మెంట్ సమీట్ లు ఏర్పాటు చేస్తే పారదర్శంగా ఉంటుంది. అలాగే దుబారా ఖర్చు తగ్గినట్టు ఉంటుంది.

# మర్లబడుతున్న తెలంగాణ

- హరీశ్‌రావు

## పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే..

మొదటి పేజీ తరువాయి

పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే యావతో, ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరపకుండా, జాబితాను విడుదల చేయడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. దీంతో పాటు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు అంటూ బాహాటంగా ప్రకటించడంతో గ్రామ సభల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పట్ల ప్రజల్లో ఆందళన మొదలైంది. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ఈనెల 26వ తేదీన ప్రారంభిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ, మరోవైపు గ్రామ సభల్లో విడుదల చేసిన జాబితా ఫైనల్ కాదని సాక్షాత్తూ ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి చెప్పడం హాస్యాస్పదం. అలాంటప్పుడు నాలుగు రోజుల పరిమితి పెట్టి గ్రామ సభలు నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటి? గ్రామ సభల్లో విడుదల చేస్తున్న అర్హుల జాబితాకు ఉన్న విలువ ఏంది? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## జనవరి 26న మరో మోసానికి సిద్ధమైంది..

400 రోజుల పాటు అన్ని వర్గాల ప్రజలను విజయవంతంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, చారిత్రక గణతంత్ర దినోత్సవం అయిన జనవరి 26న మరో మోసానికి సిద్ధమైంది. దరఖాస్తుల పేరిట ఇంకెన్ని సార్లు ప్రజలను మోసం చేస్తారు రేవంత్ రెడ్డి? మీ సేవలో దరఖాస్తులు చేసుకున్నరు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నరు. కుల గణనలో వివరాలు తీసుకున్నరు. ఇప్పుడు గ్రామ సభల పేరిట మరో కొత్త డ్రామా చేస్తున్నరు. మల్లా దరఖాస్తులు తీసుకుంటున్నరు. Apply Apply But No Reply అన్నట్లుంది మీ కాంగ్రెస్ ప్రభుత్వం తీరు అని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు.

## దరఖాస్తుల పేరిట దగా..

సంక్షేమ పథకాలు పేదలకు అందించాలనే ఆలోచన కంటే, కోతలు పెట్టి ఎలా అందకుండా చేయలన్న దానిపైనే కాంగ్రెస్ దృష్టి ఉంది. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలు పేదలకు అందించాలనే చిత్తశుద్ధి ఉంటే, గ్రామ సభల పేరిట ఎందుకు ఇంత డ్రామా? ఐటీలో మేటిగా ఉన్న తెలంగాణలో ప్రజలు పనులు వదులుకొని, రోజుల పాటు గ్రామ సభల్లో నిరీక్షించాల్సిన అవసరం ఏం వచ్చింది. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలనుకుంటే టెక్నాలజీని ఎందుకు వినియోగించడం లేదు. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, ఏడాది పాలనలో మీరు చేసిందేముంది. గ్రామ సభల సాక్షిగా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న దృశ్యాలు.. మీ పాలన వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలిట అభయహస్తం కాదు, భస్మాసుర హస్తం అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## రాష్ట్ర ప్రజలారా.. ఆత్మహత్యలు పరిష్కారం కాదు..



రాష్ట్ర ప్రజలారా.. ఆత్మహత్యలు పరిష్కారం కాదు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పార్టీపై కొట్లాడుదాం. హక్కుగా రావాల్సిన పథకాలను సాధించుకుందాం. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. ధైర్యం కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## పెన్నాకు గోదావరి నీళ్లు..?

తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

# దిల్‌రాజు ఇంట్లో ముగిసిన సోదాలు.. కీలక అంశాలు వెలుగులోకి



మొదటి పేజీ తరువాయి

దిల్‌రాజు ఇంట్లో కీలక పత్రాలను ఐటీ అధికారులు సీజ్ చేశారు. దిల్‌రాజు కార్యాలయంలో కూడా ముఖ్యమైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం లీగల్ ఫార్మల్టీస్‌ను ఐటీ పూర్తి చేస్తోంది. దిల్ రాజ్ ఇళ్లు, కార్యాలయంతో పాటు కూతురు హన్సితా రెడ్డి ఇంట్లో సీజ్ అయిన పత్రాలను అధికారులు వెరిఫై చేస్తున్నారు.

అలాగే టాలీవుడ్‌కు చెందిన పలువురు సినీ నిర్మాతల ఇళ్లు, కార్యాలయాల్లో వరుసగా నాలుగు రోజుల పాటు ఐటీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. సోదాల్లో భాగంగా కీలక అంశాలను గుర్తించింది ఐటీ. భారీగా నిధులు తరలించినట్లు అధికారులు ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. కీలక డాక్యుమెంట్లను సీజ్ చేసింది. గత రెండేళ్లుగా దిల్‌రాజు బ్యానర్‌లో నిర్మించిన సినిమాలకు సంబంధించి కొంత సమాచారాన్ని ఐటీ అధికారులు రాబట్టారు. పెట్టిన పెట్టుబడికి, వచ్చిన ఆదాయానికి భారీ వ్యత్యాసాలు ఉండటం.. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు కూడా పెద్ద మొత్తంలో వ్యత్యాసాన్ని గుర్తించింది ఐటీ. ఈ క్రమంలో టాలీవుడ్ ఇండస్ట్రీపై ఐటీ శాఖ విరుచుకుపడినట్లు తెలుస్తోంది. పుష్ప 2 సినిమాకు సంబంధించిన నిర్మాతల ఇళ్లలో కూడా దాదాపు మూడు రోజుల పాటు సోదాలు నిర్వహించారు.

రూ.1800 కోట్ల ఆదాయం వచ్చినప్పటికీ పన్నుల చెల్లింపులు తక్కువగా ఉన్నట్లు ఐటీ నిర్ధారించింది. నాలుగు రోజులుగా 18 ప్రదేశాల్లో 55 మంది బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహించారు. టాలీవుడ్‌లో ఎప్పుడూ లేని విధంగా టాలీవుడ్ ఇండస్ట్రీపై ఐటీ దాడులు చేసింది. గతంలో భారీ బడ్జెట్ సినిమాలు చేసిన ఆదాయం ఎక్కువగా వచ్చిందని ప్రకటించిన నిర్మాతల ఇళ్లలోనే ఐటీ అధికారులు దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఏకకాలంలో పెద్ద బ్యానర్స్ ఉన్న నిర్మాతలపై ఐటీ శాఖ దాడులు చేయడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈరోజు మధ్యాహ్నం తరువాత ఐటీ శాఖ అధికారులు దాడులకు సంబంధించి స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. అలాగే ఐటీ సోదాలపై నిర్మాత దిల్ రాజు కూడా మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# మీర్ పేట్ మహిళ హత్య కేసులో పోలీసుల చేతికి కీలక ఆధారాలు..!

హైదరాబాద్ మీర్ పేట్‌లో భర్త చేతిలో అతి దారుణంగా హత్యకు గురైన మాధవీ కేసులో పోలీసులు కీలక ఆధారాలు సేకరించారు. గురుమూర్తి తన భార్య మాధవీపై అనుమానంతో ఆమెను దారుణంగా హత్య చేసి శరీర భాగాలను ఉడకబెట్టి ఆ తర్వాత పొడిగా మార్చి చెరువులో పడేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసిన క్లూస్ టీమ్.. శుక్రవారం (జనవరి 24) సుమారు మూడు గంటల పాటు గురుమూర్తి ఇంట్లో సోదాలు నిర్వహించింది.

ఈ సందర్భంగా గుర్తుమూర్తి ఇంట్లో శరీర అవయవాలు కాల్చిన ఆనవాళ్ళను పోలీసులు సేకరించారు.ఆ కాల్చిన ఆనవాళ్ళలో డీఎన్ఏ సేకరించిన పోలీసులు.. ఆ డీఎన్ఏతో గురుమూర్తి పిల్లల డీఎన్ఏ టెస్ట్ చేయాలని నిర్ణయించారు పోలీసులు. గురుమూర్తి ఇంట్లో దొరికన డీఎన్ఏతో పిల్లల డీఎన్ఏ మ్యాచ్ అయితే పోలీసులు ఈ కేసులో కీలక పురోగతి సాధించినట్లే. గురుమూర్తి హత్య చేయడానికి ఉపయోగించిన పలు వస్తువులను కూడా పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు.

అలాగే.. గురుమూర్తి ఇంట్లో ఇన్ఫ్రారెడ్ ద్వారా పోలీసులు రక్తపు మరకలు గుర్తించారు. గురుమూర్తి పిల్లలను కూడా పోలీసులు విచారించారు. సంక్రాంతి పండక్కి ఊరెల్లి వచ్చిన తర్వాత ఇంట్లో దారుణమైన




వాసన వచ్చిందని వారు పోలీసులకు తెలిపారు. అమ్మ ఎక్కడ అని అడిగితే నాన్న మౌనంగా ఉన్నాడని చెప్పారు. ఇదిలా ఉండగా.. కేసు విచారణలో గురుమూర్తి పోలీసులకు చుక్కలు చూపిస్తోన్నట్లు తెలుస్తోంది.

భార్యను చంపిన విధానంపై గురుమూర్తి 2, 3 వెర్షన్స్ చెబుతుండటంతో పొంతన లేని సమాధానాలతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. వివాహేతర సంబంధానికి అడ్డుగా వస్తుందని భావించి భార్యను గురుమూర్తి చంపినట్లుగా దర్యాప్తులో ప్రాథమికంగా పోలీసులు గుర్తించారు. హత్య అనంతరం ఇంట్లోని బాత్ రూమ్‌లోనే మాధవి మృతదేహాన్ని కత్తితో ముక్కలు ముక్కలు చేసి.. ఇంట్లో రక్తపు మరకలు కనిపించకుండా గురుమూర్తి 10 సార్లు కడిగిననట్లు పోలీసులు గుర్తించారు.

# పీఎంఏవై కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి - సీఎం రేవంత్ వినతి

మొదటి పేజీ తరువాయి

మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమీ) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌ను నోటిఫై చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్‌లో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.



# సమ్మక్క సారక్క లాగా పనిచేస్తూ జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తాం



**మెరుగైన సేవల సౌలభ్యం కోసమే మండలాల ఏర్పాటు.**

**10 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం నెరవేర్చాం**

**సమిష్టి పోరాటంతోనే సమస్యల పరిష్కారం.**

**మంత్రులు కొండ సురేఖ, సీతక్క.**

ములుగు జిల్లా ప్రతినిధి, 24 జనవరి (పబ్లిక్ న్యూస్ ) :ములుగు జిల్లా అభివృద్ధి కోసం సమ్మక్క సారలమ్మలా పనిచేస్తామని, మల్లంపల్లి గ్రామ ప్రజల సుదీర్ఘ 10 సంవత్సరాల పోరాట ఫలితంగానే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేశారని పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

మల్లంపల్లి మండలం గా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో శుక్రవారం, ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, డి సి సి బి చైర్మన్ మార్నేని రవీందర్, అదనపు కలెక్టర్ మహేందర్ జి, ఆర్డిఓ వెంకటేష్ లతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన మల్లంపల్లి మండలంలో తహసిల్దార్ కార్యాలయాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ పోరాటాలతోని సమస్యలు పరిష్కారం అవుతాయని,

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సైతం సుదీర్ఘ పోరాటం అనంతరం తెలంగాణ ప్రజల కల సోనియాగాంధీ నెరవేర్చారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం మంత్రి సీతక్క తాను సమ్మక్క సారలమ్మ లాగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలు అమాయకులు కారని గతం ప్రభుత్వంలో నాయకులు మోసపురమైన వాగ్దానం ఇవ్వడంతోనే రాష్ట్ర ప్రజలు మా ప్రభుత్వం ఏర్పాటుకు పట్టం కట్టారని అన్నారు. రానున్న రోజులలో ములుగు జిల్లా అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 10 సంవత్సరాల మల్లంపల్లి ప్రజల సుదీర్ఘ పోరాటన్ని గుర్తించి ముఖ్యమంత్రి మండలం ఏర్పాటు చేశారని, శాసనసభ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో ఇచ్చిన హామి అని అన్నారు. మల్లంపల్లి గ్రామాల ప్రజల సమిష్టి పోరాట ఫలితంగానే మండల ఏర్పాటు జరిగిందని, రానున్న రోజులలో మల్లంపల్లి మండలంలో శాశ్వత ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను ఎన్నటికీ మర్చిపోలేదని ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అన్నారు.

నూతన మండల పరిధిలోని ఉమర్ ఖాన్ భూములకు సంబంధించిన విషయంలో జిల్లా కలెక్టర్ తో చర్చించి అర్హులైన పేదలకు భూమి పట్టాలను చేస్తామని అన్నారు. మండలం లోని అన్ని గ్రామాలలో పలు రకాల పంటలు పండిస్తున్న రైతులకు

రెండు పంటలు పండించే విధంగా సాగునీరు అందజేస్తామని, మండలంలో మార్కెట్ యాడ్ కోసం ఎంపీ ఫండ్ నుండి 50 లక్షలు కేటాయించాలని మంత్రి సీతక్క ఎంపి బలరాం నాయక్ ను కోరారు. గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించడానికి గ్రామసభలను ఏర్పాటు చేశామని, కొందరు కావాలనే అలజడి సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రైతు సాగు చేసుకునే భూములకు కాకుండా పలు రకాల భూములకు రైతుబంధు అందజేశారని, అలాంటి పరిస్థితి తిరిగి రాకుండా నిజమైన రైతులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందజేయడంతో పాటు రైతుభరోసా ఇస్తామని అన్నారు. గత ప్రభుత్వం మహిళలు అభయహస్తం కింద పొదుపు చేసుకోగా పావుల వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పి మహిళల రుణాలను పలు పథకాలకు వాడకం అట్టి డబ్బులు నేటి ప్రభుత్వం చెల్లిస్తున్నదని,

మాట ఇస్తే తప్పకుండా మరో రెండు పథకాలను అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్నదని, మల్లంపల్లి మండలాన్ని జేడి మండలం గా నామకరణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోతు రవి చందర్, ఎమ్మార్వో విజయభాస్కర్, పిఏసిస్ చైర్మెన్ బొక్క సత్తిరెడ్డి, మల్లంపల్లి జాక్ చైర్మెన్ గోల్కొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కంపెనీల సంగతి దేవుడెరుగు..

## ఉన్న కంపెనీలు పోకుండా చూడండి - కేటీఆర్

మొదటి పేజీ తరువాయి



దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ మినిస్టర్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు.

కొత్త కంపెనీల సంగతి దేవుడెరుగు.. ఉన్న కంపెనీలు పోకుండా చూడండి! అని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు. హైదరాబాద్ నగరం ఒక్కటే కాకుండా తెలంగాణలోని అన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా ఐటీ రంగాన్ని విస్తరించాలనే ఉద్దేశంతో సుమారు ఎనిమిది ఐటీ హబ్‌లను ఏర్పాటు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు. కానీ, కాంగ్రెస్ రాగానే మంచిగా నడుస్తున్న ఆ ఐటీ హబ్‌లు ఒక్కొక్కటిగా పట్టాలు తప్పుతున్నాయి. విద్యుత్, ఇంటర్నెట్ బిల్లులు కూడా కట్టని దుస్థితికి చేరుకున్నాయి. ఫలితంగా కంపెనీలు మూతపడుతున్నాయి. గత ప్రభుత్వం మీద కోపంతో ఇలాంటి దుశ్చర్యలు మానండి. తెలంగాణ యువతకు ఉద్యోగాలు కల్పించే సదుద్దేశంతో నెలకొల్పిన ఈ ఐటీ హబ్‌లను సక్రమంగా నడపాలని కోరుతున్నాను అని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు.

# సిపిఎం పార్టీ నాయకులా రాస్తారోకో...

## రోడ్డు నిర్మాణము పూర్తయ్యే వరకు ఇసుక లారీలు నిలిపి వెయ్యాలి ...

క్రాంతి దినపత్రిక// నూగురు వెంకటాపురం ( జనవరి 24 ) : రాష్ట్రీయ రహదారి పనులను వేగవంతంగా మరమ్మతులు పూర్తి అయ్యేవరకు ఇసుక లారీల రవాణాను నిలుపుదల చేయాలని కోరుతూ శుక్రవారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సూరవీడు ప్రధాన రహదారిపై రెండు గంటలపాటు రాస్తారోకో చేపట్టారు.



ఈ సందర్భంగా మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం 11 కోట్లతో ప్రారంభించిన రాష్ట్రీయ రహదారి పనులు నేటికీ 47 కోట్ల రూపాయల వ్యయానికి చేరినప్పుడు రోడ్ల పనులు పూర్తి కాలేదని విమర్శించారు.

గడిచిన మూడు సంవత్సరాల కాలంలో అక్కక్కడ రోడ్లు మరమ్మతులు నిర్మాణం చేపట్టిన అధిక లోడ్లతో తిరితున్న ఇసుక లారీలవల్ల గుంతలు పడటం ప్రయాణికులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల మరోవైపు అధిక లోడు లారీల వల్ల మండలంలో సుమారు 35 కిలోమీటర్ల వరకు రోడ్లంతా చిందర వందంగా గుంతలుగా ఏర్పడి గంటల ప్రయాణం చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

మరోవైపు భద్రాచలం నుంచి రావలసిన ఆర్టీసీ సర్వీసు పూర్తిస్థాయిలో నిలుపుదల చేసుకున్నారు దీంతో ప్రయాణికులు సమయానికి బస్సులు లేక రోడ్లపై రావడానికి ప్రైవేటు వాహనాలు అధిక సొమ్ముల్ని అడగటం తో ప్రజలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు లో ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు వచ్చేలాగా ఉన్నాయని దీంతోపాటు రోడ్డుకు ఇరువైపులా లక్షల రూపాయలు పెట్టుబడితో వేసిన పంటలు రోడ్ల దుమ్ముతో పంటలు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని రైతులు గగ్గోలు పెడుతున్నారని ఆరోపించారు.

సంఘటన స్థలాన్ని చేరుకున్న ఆర్ అండ్ బి ఎ.ఇ అవినాష్ నాయకులతో చర్చలు జరిపి ఉన్నతాధికారులు టిఎస్ఎండిసి పిఓ ఫోన్లో సంభాషించి ఇసుక లారీలు త్వరలో నిలుపుదల చేసే విధంగా తమ శాఖ నుండి లేఖ పంపిస్తామని వారం రోజులలో పూర్తిస్థాయిలో పనులు వేగవంతం చేస్తామని దుమ్ములేకుండా మరమ్మతులు సాగే అంతవరకు వాటిని చేపిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు , జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శీను , పిఎసిఎస్ మండల ఉపాధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ, మండల కమిటీ సభ్యులు పరిశిక రాంబాబు, కాపుల వెంకటేశ్వర్లు, పండా శీను, కారం వెంకట నరసయ్య, బొగ్గుల వెంకటనారాయణ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తుగా ఎమ్మెల్యే కు పుట్టినరోజు వేడుకలు ...

**సాదా సీదా గా జరిగిన నూగురు వెంకటాపురం గ్రామసభ ...**

**నిరంతర ప్రక్రియ గా ఉచిత పథకాలు , లబ్ధి కాని వారి కి చింత వద్దు ..**


క్రాంతి దిన పత్రిక // నూగురు వెంకటాపురం // ( జనవరి 24 ) : భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే పుట్టినరోజు ఆదివారం కాగ ఒకరోజు ముందుగానే అడ్వాన్స్ పుట్టినరోజు వేడుకలను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం చేతుల మీదుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం మాట్లాడుతూ అడ్వాన్సు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వెంకటాపురం మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని ప్రభుత్వం అమలు పరచిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతం గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వం ప్రత్యేకంగా అదనపు కోట మంజూరు చేస్తారని హామీ ఇచ్చినట్లు గ్రామసభలో తెలిపారు. ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇంకా అనేక సంక్షేమ పథకాలు దశలవారికి అమలు చేయడం జరుగుతుందని, పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని, ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ సందర్భంగా గ్రామ సభలో హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పర్యటనలో ఉపాధ్యాయ నియోజకవర్గం శాసన మండలి సభ్యులు ఏ. నర్సిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సినాప్సిస్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ, కంప్యూటర్లు, మరియు సైన్స్ ల్యాబ్, విద్యార్థులకు సైకిళ్ళు, మంచినీటి వసతి తో పాటు అనేక కార్యక్రమాలు చేపట్టింది. కంప్యూటర్ రూమ్, సైన్స్ లాబ్లను రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ లక్ష్మీ రాజయ్య , ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, సిఐ బి. కుమార్, ఎస్సై కె.తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



# హెల్త్ ఎవర్నెస్ అవగాహన సదస్సును ఏర్పాటు చేసిన సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా

:కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు హెల్త్ ఎవర్నెస్ అవగాహన సదస్సును సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం పరశురాములు సమక్షంలో శుక్రవారం డాక్టర్ డి . లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ తో ఆరోగ్యంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా రుద్రంపూర్ డిస్పెన్సరి నందు బయో మెడికల్ వేస్టేజ్ పై మెడికల్ సిబ్బందికి అవగాహన సదస్సును డాక్టర్ గారు నిర్వహించి అనంతరం కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం సిబ్బంది కొరకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి హెల్త్ క్యాలెండర్ లో భాగంగా ఈ జనవరి నెలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు మరియు బయో మెడికల్ వేస్టేజ్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పక శిరస్త్రాణం (హెల్మెట్) ధరించి ప్రయాణించాలని అలాగే కార్ లో ప్రయాణించేటప్పుడు తప్పక సీట్ బెల్ట్ పెట్టుకుని ప్రయాణించాలని తద్వారా ప్రయాణం చేసేవారు సురక్షితంగా ప్రయాణం చేయవచ్చని అలాగే వాహనాలపై అధిక వేగంగా ప్రయాణం చేయకూడదని తెలియజేశారు. అలా చేయడం ద్వారా వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు కూడా భద్రతగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఉద్యోగులు విధులకు వచ్చేటప్పుడు తప్పక పై తెలిపిన సూచనలను పాటించి వారు మరియు వారి కుటుంబ భద్రతతో ఉండాలని ఇటువంటి భద్రతా అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.

డాక్టర్ డి లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిల్ హాస్పిటల్ రోడ్డు భద్రత అవగాహన సదస్సును వివరిస్తూ మరియు హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ (హెచ్ ఎం పి వి) వైరస్ గురించి తెలియజేశారు ఒక వైరస్ మరియు శ్వాసకోశ అనారోగ్యానికి సాధారణ కారణం. దీనిని 2001లో నెదర్లాండ్స్ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ వైరస్ ముఖ్యంగా పిల్లలు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ కలిగిన వ్యక్తులు మరియు 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలు హెచ్ ఎం పి వి




సంక్రమణ నుండి సంక్రమణను అభివృద్ధి చేయడానికి చాలా అవకాశం ఉంది అని తెలియజేసారు.

హెచ్ ఎం పి వి సోకిన వ్యక్తితో సన్నిహితంగా ఉండటం ద్వారా లేదా దానిపై ఉన్న వైరస్‌తో ఉన్న వస్తువులను లేదా వస్తువులను (డోర్ హ్యాండిల్స్, బొమ్మలు, ఫోన్‌లు మొదలైనవి) తాకి, ఆపై ముక్కు, నోరు లేదా కళ్లను తాకడం వ్యాపిస్తుందని అన్నారు. హెచ్ ఎం పి వి

సాధారణంగా జలుబు వంటి లక్షణాలను కలిగి ఉంటుంది, ఇది దాదాపు 2-5 రోజుల పాటు ఉంటుంది, అయితే మీరు ఎంత అనారోగ్యానికి గురవుతారు మరియు సాధారణంగా లక్షణాలు తగ్గుతాయని అన్నారు. హెచ్ ఎం పి వి బారిన పడిన చాలా మంది పిల్లలు 5 లేదా అంతకంటే తక్కువ వయస్సు గలవారు. తక్కువ సంఖ్యలో పిల్లలు (5-16%) సోకిన న్యుమోనియా వంటి తక్కువ శ్వాసకోశ సంక్రమణను అభివృద్ధి చేస్తారని అన్నారు.

హెచ్ ఎం పి వి సాధారణంగా దగ్గు మరియు తుమ్ములు లేదా బొమ్మలు లేదా డోర్క్‌నాబ్ల వంటి వాటిపై వైరస్ ఉన్న వస్తువులను తాకడం ద్వారా సోకిన వారితో సన్నిహిత సంబంధం ద్వారా వ్యక్తి నుండి వ్యక్తికి వ్యాపిస్తుంది. సాధారణంగా ఈ వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు తో పాటు ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (ఎఫ్ అండ్ ఎ) కే. హనా సుమలత, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఏరియా రక్షణ అధికారి ఎం.వెంకటేశ్వర రావు, డాక్టర్ ఎం.పరశురాములు, మెడికల్ సూపర్డెంట్, డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, ఏం మురళి, సీనియర్ పిఓ, నాగభూషణం ఎస్ఈ (ఐఈడి), మరియు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎడారిలా మారిన చలివాగు...!

## నీళ్లు లేక పంటలు పండక రైతుల అరిగోస..

## చలి వాగును సందర్శించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు...



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని నవాబుపేట గుండ ప్రవహిస్తున్న చలివాగు మరియు చెక్ డ్యాము ను సందర్శించిన చిట్యాల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా చిట్యాల మండలమాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి రైతుల సంక్షేమం కొరకు చెక్ డ్యాము మంజూరు చేయించి నిర్మించడం జరిగిందని రైతుల కోసం రైతు పక్షపాతి అయిన నాటి ముఖ్యమంత్రి రైతు సంక్షేమ కార్యక్రమాలు 24 గంటల కరెంటు నీళ్లు రైతుబంధు రైతు బీమా రైతు రుణమాఫీ వంటి ఎన్నో బృహత్తరమైన కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేసినాడు అని అబద్ధాల వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత రైతుల పరిస్థితి మరి ఆ గమ్య గోచరంగా మారిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెరువులో మోరంచవాగు చలివాగు కాలువలు వాగులు, వంకలు నీరు లేక ఎండిపోయి పంట భూములు బీడువారిపోయి పంటలు పండకరైతులు సతమతమవుతున్నారని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చిట్ట చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా అధికారులను ప్రజాపతినిధులను అప్రమత్తం చేసి కావాల్సిన చర్యలు రైతులకు అందే విధంగా చర్యలు చేపట్టారని అన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మానేరు చలివాగు మోరంచ వాగు ద్వారా ఎండాకాలం కూడా చెరువులను చెక్ డ్యాములు నింపి రెండు పంటలు పండించేలా కృషి చేసిందని కానీ స్థానిక కాంగ్రెస్ నాయకులు మీరు యాసంగి పంటలు వేసుకోండి మీకు నీరు విడుదల చేస్తామని చెప్పగా రైతులు యాసంగి పంటలు వేశారని కానీ చలివాగు చెక్ డ్యాము నీరు లేక ఎండిపోయి పంటలు పండించే పరిస్థితి లేదని పంటలు ఎండి పోతే పట్టించుకునే నాధుడే కరువయ్యారని అన్నారు రైతుల పక్షాన ఈ ప్రభుత్వాన్ని కాని ఎమ్మెల్యేను ఈ సందర్భంగా చలివాగుకు నీటిని విడుదల చేసి ఈ ప్రాంతాన్ని పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలంగా చేసేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మడికొండ రవీందర్రావు పెరుమాళ్ళ రవీందర్ గౌడ్ పిట్ట సురేష్ ఆరెపల్లి సమ్మయ్య గ్రామ శాఖ అధ్యక్షులు సాదరాజు పప్పు శ్రీనివాస్ వలబోజు నరేష్ పర్లపల్లి సాంబయ్య పర్లపల్లి తిరుపతి భద్రయ్య కలికోట కార్తీక్ సంపంగి రాజ్ కుమార్ మసాపురి రవీందర్ చేరి పెల్లి అశోక్ సంపంగి శ్రీను మిరియాల రమణ కుమార్ చెడిపోయిన దేవేందర్ ములుగురు వంశీ ఓర్సు శ్రీకాంత్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహావీర్ మెడికల్ కాలేజీలో, అంగన్వాడీ, ఆశ వర్కర్స్ లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ వెంకట రమణ.



క్రాంతిన్యూస్ :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్ విత్ ఇంటలెక్చువల్ డిజబులిటీస్ ( మేదో వైకల్యం ఉన్న వ్యక్తుల సాధికారత కోసం జాతీయ సంస్థ) సికింద్రాబాద్ వారి సమన్వయంతో నేడు వికారాబాద్ డివిజన్ పరిధిలోని మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ టీచర్లకు 0 నుండి ఆరు సంవత్సరాల వయస్సు లోపు పిల్లలలో పెరుగుదల లోపము మరియు వైకల్యాలను ప్రాథమిక దశలోనే గుర్తించడం గురించి మహావీర్ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమం ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ,ప్రారంభించి మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలలో ఎదుగుదల మరియు వైకల్య లోపాలను ఏ విధంగా గుర్తించాలనే అంశాలను శుక్రవారం శిక్షణలో శ్రద్ధగా విని



తెలుసుకొని క్షేత్రస్థాయిలో అమలుపరచాలని సూచించారు అనంతరం శిక్షణ ఇవ్వడానికి వచ్చిన డాక్టర్ ఋషికేశ్ దేశ్ పాండే మరియు డాక్టర్ గౌతమ్ రాజ్ చిన్నపిల్లలలో ఉండే పెరుగుదల లోపాలు, అంగవైకల్యం, అటిజం, వినికిడి లోపం, మానసిక వైకల్యం, బుద్ధి మాంద్యం వంటి లోపాలను పిల్లలలో ప్రాథమిక దశలోనే గుర్తించి తగు వైద్య సహాయం అందించినట్లయితే వారు సాధారణ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేసిన వాళ్లమవుతామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ట్రైనీ కలెక్టర్ శ్రీమతి ఉమా హారతి గారు సందర్శించి చిన్నపిల్లల్లో వచ్చే లోపాలను, వైకల్యాలను ప్రాథమిక దశలోనే గుర్తించాలని సూచించారు అనంతరంఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లకు ఎర్లీ ఇంటర్వెన్షన్ కిట్ ను అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ ప్రవీణ్,డిప్యూటీ డెమో శ్రీనివాసులు, డీపీహెచ్ఎన్ వో చండీశ్వరి, హెల్త్ ఎజుకేటర్ రజిత పాల్గొన్నారు



# నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం




:నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా దేశంలోని బాలికలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ వుమెన్ ఫౌండర్ ప్రెసిడెంట్ అడ్వకేట్ మల్లెల ఉషారాణి మాట్లాడుతూ మనుషులలో మానవత్వం అంతమైపోతున్నది అనే దానికి ప్రత్యక్షంగా హైదరాబాద్ లోని మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక మహిళను చంపి ముక్కలుగా కోసి వేడి నీళ్లలో ఉడకబెట్టి ఎండబెట్టి పొడిచేసి చెరువులో కలిపిన దుర్మార్గుడు నరరూప రాక్షసుడు యమలోకంలో కంటే కూడా భయంకరంగా భార్యను చంపి హేయమైన చర్యకు పాల్పడిన గురుమూర్తి అనే దుర్మార్గుడ్ని నరరూప రాక్షసుడ్ని కఠినంగా శిక్షించాలని ఎన్ కౌంటర్ చేసి సమాజంలో ఒక మెసేజ్ ని ఇవ్వాలని, పోలీసు వారిని నేరస్తుల పట్ల కౌన్సిలింగ్ ఇస్తూ శిక్షలు కఠినంగా పడేటట్లు వారి దర్యాప్తును పటిష్టంగా ఉండాలని, విద్యాసంస్థల్లో నెలకి ఒక్కసారైనా చట్టాల పట్ల అవగాహన కల్పిస్తూ ఉండాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎన్ని చట్టాలు వచ్చినా, మానవత్వం లేకుండా ప్రవర్తించటం దారుణమని అన్నారు

# అర్హత ఉన్న వారందరికీ భేషరతుగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

## కా: అక్కల బాపు యాదవ్ UYFI తెలంగాణ రాష్ట్ర కమిటీ




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహలరావు మండలం గత తెరాస ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తానని ఆర్భాటం చేసి తొమ్మిదిన్నర ఎండ్లు మోసం చేయడం వల్ల ప్రజలు గద్దె దించారు..కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని చెప్పి అనేక సర్వేలు చేసి ఇప్పుడు రాజకీయ పలుకు బడి ఉన్నవాల్లకు, సర్వేకు వచ్చిన వారికి లంచాలు ఇచ్చిన వార్కి,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వటానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ మండలం,ఇప్పల పల్లి గ్రామం లో ఈరోజు జరిగిన గ్రామ సభలో నిజమైన అర్హత ఉన్నవా రికి ఇండ్లు ఇవ్వకుండా పైరవీ చేసుకున్న వారిపెర్లు,లంచాలు ఇచ్చిన వారి పేర్లను ఈ గ్రామ పంచాయితీ సభల లో అధికారులు చదివి వినిపించారు..దీనిని భారత ఐక్య యువజన సమాఖ్య తీవ్రంగా ఖండి స్తూంది.. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి లాగా కనపడుతుంది నిజమైన అర్హత ఉన్న వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి లేకపోతే రాష్ట్ర వ్యాపితంగా UYFI అధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు శుక్రవారం గ్రామ పంచాయితీ సభలో గ్రామ ప్రజలతో కలిసి కా.అక్కల బాపు యాదవ్ తమ నిరసన తేలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# 11వ వార్డులో ఇందిరమ్మ వార్డు సభ విజయవంతం




: కొత్తగూడెం మున్సిపాలిటీ 11వ వార్డు చిట్టి రామవరం లో జరిగిన వార్డు సభ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి తెల రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం, త్వరలో ఉగాది తర్వాత అర్హులైన వితంతు వృద్ధాప్య వికలాంగ పెన్షన్లు , ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకదాని వెంట ఒకటి అమలు చేయటం జరుగుతుందని చెప్పారు. పేదల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం అను నిత్యం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మల్లు బట్టి విక్రమ మార్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు స్థానిక శాసనసభ్యుల కూనంనేని సాంబశివరావు, అధికారులను అభినందించారు.11వ వార్డులో 550 మందికి ఇందిరమ్మ ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు 339o57=396 మందికి 35 మంది కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు, మరో 84 మంది కుటుంబ సభ్యులనురేషన్ కార్డుల్లో పేర్లు యాడింగ్ చేసి అర్హుల లిస్టులను గ్రామసభలో చదివి వినిపించి అర్హుల జాబితాను గ్రామసభ వద్ద గోడకు వార్డు ప్రజలకుసమాచారం నిమిత్తం అతికించడం జరిగింది. ఇంకా ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్ల కోసం 105 దరఖాస్తులు మరియు రేషన్ కార్డుల కోసం 94 దరఖాస్తులను అధికారులు ప్రజల వద్ద నుండి స్వీకరించడం జరిగింది. ఈ వార్డు సభలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ , మరియు స్పెషల్ ఆఫీసర్ అర్జున్ వార్డు ప్రత్యేక అధికారి రెవెన్యూ ఆర్ఐ సూర్యనారాయణ, వార్డు ఆఫీసర్ చాంద్ మీరా , ఇందిరమ్మ కమిటీ సభ్యులు సు రిమినేని జనార్ధన్, కల్లూరి సమ్మయ్య బానోతు రాంప్రసాద్, మూడు లక్ష్మి,సిహెచ్, కావేరి టు టౌన్ ఎస్ఐ శాహీనా , అగ్రికల్చర కిరణ్మయి అనుష మరియు వార్డ్ ఆర్పి జానకి, అంగన్వాడి టీచర్లు శ్రీదేవి, తులసి బాయ్, రజిత, మున్సిపల్ రెవిన్యూ అధికారులు సిబ్బంది వార్డు పెద్దలు, వార్డు ప్రజలు, మహిళా సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాయత్రి డిగ్రీ అధ్యాపకులను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి - పోకల నాగయ్య



రామగుండం, : జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలోని అధ్యాపకులను కలిసిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి టీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పోకల నాగయ్య అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుండి అధ్యాపక ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తిగా మీలో ఒకడిగా ఎమ్మెల్సీ బరిలో నిలుస్తున్నాని మీ అందరి మద్దతు ఉండాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు రాజకీయ అతీతంగా మన సమస్యల పరిష్కారం కోసం పెద్దల సభలో మాట్లాడే అవకాశాన్ని మీరందరూ కల్పించాలని మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలపై దృష్టి సారించి ఫీజు రీఎంబర్స్మెంట్ రాక యజమాన్యాలు అధ్యాపకుల జీతాలు చెల్లించలేని స్థితిలో ఉన్నారని ఇటు యజమాన్యాలు అధ్యాపకులు విద్యార్థులు చాలా సమస్యల్లో కొట్టుమిట్టు ఆడుతున్నారని వెంటనే దీనిపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు

# మొగుళ్ళపల్లి గ్రామ సభలో గందరగోళం....!

## అనర్హులను ఎంపిక చేశారంటూ అధికారులను నిలదీసిన ప్రజలు..

## ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వినకపోవడంతో గ్రామసభ నుండి వెళ్లిపోయిన అధికారులు...



చిట్యాల,24 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన గ్రామసభ గందరగోళంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లాంటి సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గాను రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో అర్హుల జాబితాను ప్రకటిస్తున్న క్రమంలో..అనర్హులకు సంక్షేమ పథకాలు ఏలా అమలు చేస్తారని ప్రజలు అధికారులను నిలదీశారు. ఉద్యోగస్తులకు, భూములున్న వారిని ఎంపిక చేశారంటూ..అర్హత జాబితా పై అభ్యంతరాలు తెలుపుతూ..అర్హులైన వారిని ఎందుకు గుర్తించలేదని గందరగోళం చేశారు. మరోవైపు సంక్షేమ పథకాల జాబితాలో పేర్లు లేని వారి నుండి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. గ్రామసభ సజావుగా జరిపేందుకు అధికారులు ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వారు వినపకపోవడంతో చేసేదేమీ లేక అధికారులు గ్రామసభ నుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి సునీత, తహసిల్దార్ సునీత, ఏపీవో ఆలీ, ఆర్ ఐ సురేందర్ రెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ గ్రామ సభకు హాజరైన వారిలో ఉన్నారు. ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసు పహారాలో గ్రామసభలు

## నియోజకవర్గంలో గ్రామసభలన్నీ అట్టర్ ప్లాప్....

## లబ్ధిధారులు మనోధైర్యం కోల్పోవద్దు...

## ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి

:పోలీస్ ఆహారా మధ్యన గ్రామసభలు నిర్వహించడం చాలా దారుణమని, ఇది ప్రజల హక్కులను కాలరాయడమేనని ములుగు జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్, ములుగు నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం ఆమె ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ శ్రేనులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ములుగు జిల్లాలో ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు అట్టర్ ప్లాప్ అయినట్లు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని ఆమె అన్నారు. కొత్త పథకాల ఆశ చూపించి ప్రజల దగ్గర ఓట్లు దండుకున్న ప్రభుత్వం ప్రస్తుతం ప్రజలకు మొండి చేయి చూపిస్తుందని, గతంలో నిర్వహించిన సర్వేలు దరఖాస్తులకు సంబంధించిన వివరాలు యేమయ్యాయో కూడా ఎవరికి తెలియదని, కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామంలో జరిగే గ్రామసభలో అధికారుల సమక్షంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అన్ని విధాల అర్హత వున్న కుమ్మరి నాగేశ్వరరావు అనే లబ్ధిదారులు సంక్షేమ పథకం తనకు రాలేదని మనస్థాపనతో ఆత్మహత్య యత్నానికి పాల్పడడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వంపై పోరాడి మన హక్కులను సాధించుకొని విజయం సాధించాలని అంతేగాని లబ్ధి దారులు ఎవరు మనోధైర్యం చెడొద్దని ఆమె అన్నారు. ములుగు జిల్లాలో సోయలేని సీతక్క మంత్రిగా ఉండడం ములుగు ప్రజల దౌర్భాగ్యమని, పురుగుల మందు తాగి లబ్ధిదారుడు ఆసుపత్రిలో ఉంటే ఆ లబ్ధిదారున్ని, అతని కుటుంబాన్ని కనీసం పరామర్శించకుండా ఓపెనింగ్ల పేరుతో



జిల్లాలో మంత్రులు అందరు కలిసి ఉత్సవాలు చేసుకోవడం బాధాకరమన్నారు రానున్న రోజులలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ డ్రైవర్లకు సిపిఆర్ పై శిక్షణ



జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలు డ్రైవర్స్ డే సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ ఆదేశానుసారం శుక్రవారం కొత్తగూడెం ఆర్టిసి బస్సు డిపోలో డ్రైవర్స్ లకు మరియు సిబ్బందులకు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా డాక్టర్ స్పందన మాట్లాడుతూ సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవడం తప్పనిసరి ఏ వ్యక్తి యొక్క గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకోని స్థితిలో ఉన్ననప్పుడు వెంటనే ఆ చర్యల పునరుద్ధరణకు చేయు అత్యవసర ప్రక్రియ. గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర ప్రాణాలను రక్షించే విధానం. గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి సి పి ఆర్ చేయడం వల్ల ఏ విధంగా కాపాడవచ్చునని వివరించి అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజశ్రీ డాక్టర్ రాకేష్ డాక్టర్ శివకుమార్ పాల్గొన్నారు



# సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ ప్రధాన వేడుకలలో గౌరవ కవాతు వందన ముందస్తు సాధన



శుక్రవారం ఉదయం 11.30 గంటలకు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.శ్రీనివాస రావు మరియు జిఎం (సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ ఆధ్వర్యం లో సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు 26.01.2025న నిర్వహించే 76 వ గణతంత్ర దినోత్సవ ప్రధాన వేడుకలలో ముఖ్య అతిధి గా పాల్గొనే సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ చే జరిగే జాతీయ పతాకావిష్కరణ వేడుకలో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది మరియు కొత్తగూడెం పట్టణం లోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ బృందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే గౌరవ కవాతు వందనం(మార్చ్ పాస్ట్) కార్యక్రమాల ప్రదర్శనల ముందస్తు సాధన చేయించటం జరిగినది. సాధన అనంతరం మెరుగైన పెరేడ్ సాధన కొరకు తగు సలహాలను సూచనలను అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు తీసుకొనవలసిన మార్పులను, చేర్పులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.శ్రీనివాస రావు, జిఎం (సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ, డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఎండి.జాకీర్ హుస్సైన్, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎంసి. పోస్ నెట్, సెక్యూరిటీ సిబ్బంధి మరియు సీనియర్ స్కౌట్ లీడర్లు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మున్సిపాలిటీ 11వ వార్డు సభలో ఘర్షణ

- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలంటూ పట్టుబట్టిన గిరిజన జేఏసీ నాయకులు
- వార్డు సభలో దురుసు ప్రవర్తన ప్రదర్శించిన కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్



:కొత్తగూడెం మున్సిపాలిటీ 11వ వార్డు సభ శుక్రవారం చిట్టిరామవరం బస్తీ దవాఖానాలో ఏర్పాటు చేశారు. ఈ వార్డు సభలో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 4 సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే ఏజెన్సీ ప్రాంతమైన చిట్టి రామవరం తండాలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఎందుకు అమలు చేయడం లేదంటూ గిరిజన జేఏసీ నాయకులు ప్రశ్నించారు. అమలు చేయకపోవడానికి గల కారణాలను గ్రామస్తులకు తెలియచేయాలటూ అధికారులను కోరారు. ప్రజా పాలన అధికారులు స్పష్టతనిస్తుండగా.. స్థానిక వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీనివాస్ మైక్ తీసుకుని సభ నుండి వెళ్లిపోవాలంటూ గిరిజన జెసి నాయకులపై తన దురుసుతనాన్ని ప్రదర్శించారు. ప్రజా ప్రతినిధి గ్రామ సభ నుండి సభ్యులను వెళ్లి పోవాలంటూ బెదిరించడం ఏంటని గిరిజన జేఏసీ నాయకులు ఆందోళన చేపట్టారు. కాగా పోలీసులు కలుగజేసుకొని సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం ఏజెన్సీ ప్రాంతమైన చిట్టిరామవరం తండాలో తెల్ల రేషన్ కార్డులు కలిగిన రైతు కూలీ కుటుంబాలకు ఏడాదికి 12,000 ఇచ్చే ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన జేఏసీ నాయకులు పూర్ణచందర్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, రాజ్ కుమార్ నాయక్, సీతయ్య, భాస్కర్ నాయక్, వాల్య శ్రీను, జాక్ శ్రీనివాస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 12 వ వార్డులో ఇందిరమ్మ వార్డు సభ విజయవంతం



:కొత్తగూడెం మున్సిపాలిటీ 12 వ వార్డు లో జరిగిన వార్డు సభ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ కూరపాటి విజయ లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ అర్హులైన పేదలందరికీ న్యాయం చేసే దిశగా రైతు భరోసా, భూమిలేని కాయ కష్టం చేసేనిరుపేదలకు సంవత్సరానికి 12 వేలు, అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి తెల రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం, ఉగాది తర్వాత అర్హులైన వితంతు వృద్ధాప్య వికలాంగ పెన్షన్లు , ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకదాని వెంట ఒకటి అమలు చేయటం జరుగుతుందని చెప్పారు. పేదల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం అను నిత్యం శ్రమిస్తున్న స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వంతో మాట్లాడి సింగరేణి రిటైర్డ్ కార్మికులకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలని ఒప్పించి మంజూరు చేయించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎంతో ఓపికతో శ్రమకోర్చి ఇల్లులు తిరిగి లబ్ధిదారులను గుర్తించిన ఎంక్వయిరీ అధికారులను అభినందించారు.



12 వ వార్డులో 295 మందికి ఇందిరమ్మ ఇంటికి స్థలాలు లేని వారినీ అర్హులుగా గుర్తించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 19 మందికి స్థలాలు ఉన్నవారి జాబితాలో అర్హులుగా గుర్తించారు , 46 మంది కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు, మరో 55 మంది కుటుంబ సభ్యులనురేషన్ కార్డుల్లో పేర్లు యాడింగ్ చేసి అర్హుల లిస్టులను గ్రామసభలో చదివి వినిపించి అర్హుల జాబితాను గ్రామసభ వద్ద గోడకు వార్డు ప్రజలకు సమాచారం నిమిత్తం అతికించడం జరిగింది. ఇంకా ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్ల కోసం 58 దరఖాస్తులు మరియు రేషన్ కార్డుల కోసం 94 దరఖాస్తులను అధికారులు ప్రజల వద్ద నుండి స్వీకరించడం జరిగింది. ఈ వార్డు సభలో వార్డు కౌన్సిలర్ కూరపాటి విజయ లక్ష్మి మరియు వార్డు ప్రత్యేక అధికారి రెవెన్యూ ఆర్ఐ సూర్యనారాయణ, వార్డు ఆఫీసర్ నాగ రాజు, డి ఇ అర్జున్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు , టు టౌన్ పోలీస్ లు , మరియు వార్డ్ ఆర్పి, అంగన్వాడి టీచర్లు నాయకులు , మున్సిపల్ , రెవిన్యూ అధికారులు సిబ్బంది వార్డు పెద్దలు, వార్డు ప్రజలు, మహిళా సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ హసన్పర్తి మండల్ “సంవిధాన్ గౌరవ్ అభియాన్” కార్యక్రమం



:భారతీయ జనతా పార్టీ హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి గారి ఆధ్వర్యంలో జరిగిన “సంవిధాన్ గౌరవ్ అభియాన్” కార్యక్రమం లో భాగంగా రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని హసన్ పర్తి లో వున్న అంబేద్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ గారు పాల్గొని వారు ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్క నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రాజ్యాంగాన్ని సామాన్యమైన ప్రజలకు తెలియజేసేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నోసార్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానించి రెండుసార్లు పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోవడానికి కాంగ్రెస్ ప్రత్యక్ష పాత్ర పోషించింది. అంబేద్కర్ గారికి భారతరత్న ఇవ్వడానికి కూడా ఇష్టపడని కాంగ్రెస్. 60 ఏళ్ల పాలనలో 60 కి పైన రాజ్యాంగ సవరణలను చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు అన్నారు. రాజ్యాంగాన్ని, డాక్టర్ అంబేద్కర్ గారిని గౌరవించింది బిజెపి పార్టీ అని వారు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లిరామచంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పెద్ది మహేందర్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్స్ దాసరి రాజు, మేకల హరిశంకర్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెద్ది కిషన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గుర్రాల చంద్రమౌళి, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పరులపల్లి రాజకుమార్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దాది మధుసూదన్, గంట సత్యం, వెంగళ శ్రీనివాస్, ఉప్పుల సురేందర్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కుంభకర్ సాయి,మారం కుమారస్వామి,మారం రాజేష్, శంకర్, మహేందర్,యటకల రమేష్,పిట్టల రవీందర్, బతిని సుమన్,తాళ్ళపల్లి సంపత్, చొక్కాం మహేందర్, రామిశెట్టి అశోక్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య క్రాంతి

## రక్తహీనత సమస్య ఉందా.. అయితే వీటిని తినండి

హెల్త్ న్యూస్,24 జనవరి (పబ్లిక్ న్యూస్):ప్రస్తుతం చాలా మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అయితే రక్తహీనత వచ్చేందుకు పోషకాహార లోపమే ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. పోషకాలు లేని ఆహారాన్ని తింటున్నందునే చాలా మందిలో రక్తం తగినంతగా ఉండడం లేదని వారు అంటున్నారు. ముఖ్యంగా ఐరన్ లోపం సమస్య చాలా మందికి వస్తోంది. అలాగే ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం అయ్యే విటమిన్ బి12 కూడా చాలా మందిలో లోపిస్తోంది. ఇది కూడా రక్తహీనతకు కారణం అవుతోంది. ఈ క్రమంలోనే కేవలం ఐరన్ మాత్రమే కాకుండా విటమిన్ బి12 ఉండే ఆహారాలను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇక రక్తహీనత తగ్గాలంటే తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.



జున్ను, బ్రౌన్ రైస్..

జున్ను నుంచి మనకు విటమిన్ బి12 పుష్కలంగా లభిస్తుంది. కనుక జున్ను పాలు లభించే అసలు విడిచిపెట్టకుండా తీసుకోండి. జున్నును విటమిన్ బి12కు గొప్ప వనరుగా చెప్పవచ్చు. అదేవిధంగా పాలు, పనీర్‌తోపాటు ఇతర పాల ఉత్పత్తుల్లోనూ విటమిన్ బి12 అధికంగానే ఉంటుంది. ఇది మన శరీరంలో ఎర్ర రక్త కణాలు తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌ను ఎక్కువగా తినాలి. బ్రౌన్ రైస్‌లోనూ మనకు విటమిన్ బి12 సమృద్ధిగానే లభిస్తుంది. ప్రస్తుతం చాలా మంది తెల్ల అన్నాన్ని ఎక్కువగా తింటున్నారు. దీన్ని తినడం వల్ల బరువు పెరగడంతోపాటు డయాబెటిస్ బారిన కూడా పడుతున్నారు. కనుక బ్రౌన్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఉండే విటమిన్ బి12 రక్తం తయారయ్యేందుకు దోహదపడుతుంది. అలాగే పలు ఇతర పోషకాలు కూడా మనకు లభిస్తాయి.

పాలకూర జ్యూస్..

రక్తహీనత అధికంగా ఉన్నవారు రోజూ పాలకూరతో జ్యూస్ తయారు చేసి 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తుంటే కచ్చితంగా ఫలితం ఉంటుంది. పాలకూర ద్వారా ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది రక్తకణాలు తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అదేవిధంగా బీట్‌రూట్ జ్యూస్‌ను రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతున్నా కూడా రక్తహీనత నుంచి బయట పడవచ్చు. బీట్‌రూట్‌లో బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉంటుంది. అలాగే దీని ద్వారా ఐరన్ కూడా మనకు ఎక్కువగానే లభిస్తుంది. కనుక బీట్‌రూట్ జ్యూస్‌ను తాగుతుంటే రక్తం అధికంగా తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు.

దానిమ్మ పండ్లు..

దానిమ్మ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఈ పండ్లను తింటే రక్తం అధికంగా తయారవుతుంది. లేదా ఈ పండ్ల జ్యూస్‌ను అయినా సరే రోజుకు ఒక కప్పు మోతాదులో తాగుతుండాలి. ఈ పండ్లను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా సైతం మెరుగు పడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోజూ గుప్పెడు కరివేపాకులను దంచి ఆ మిశ్రమాన్ని మజ్జిగలో కలిపి తీసుకుంటుండాలి. దీంతో రక్తాన్ని పెంచుకోవచ్చు. రక్తహీనత తగ్గుతుంది. రక్తం తయారయ్యేలా చేసేందుకు గాను తోటకూర కూడా ఎంతగానో పనిచేస్తుంది. తోటకూరతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగవచ్చు. లేదా తోటకూరను కూరగా వండుకుని తింటుండాలి. దీంతో రక్తం తయారవుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల విటమిన్ బి12 ఇంకా ఐరన్‌ను పొందవచ్చు. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడతారు.

## పాలలో ఇది కలుపుకుని తాగితే కంటి అద్దాలకు బై బై





హెల్త్ న్యూస్,24 జనవరి (క్రాంతిన్యూస్ ): కంటి చూపు మందగిస్తుందా..? అద్దాలు వాడాల్సిన పరిస్థితి ఏర్పడిందా? అయితే ఈ చిన్ని ఇంటి వైద్యం ప్రయత్నించండి. చూపు మందగించడం తగ్గి చూపు మరింత మెరుగవుతుంది. ఇంట్లో ఉన్న పదార్థాలతో ఇలా చేసుకుంటే అద్దాల నుంచి శాశ్వతంగా విముక్తి లభిస్తుంది. టీవీ లేదా కంప్యూటర్ ముందు ఎక్కువసేపు కూర్చోవడం వల్ల చాలామందికి కంటి చూపు తగ్గుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఇక్కడ కొన్ని సులభమైన పరిష్కారాలు ఉన్నాయి. నిద్రవేళలో ఈ మిశ్రమాన్ని తాగడం వల్ల బాగా నిద్ర పట్టడంతోపాటు మానసిక ఆందోళన తగ్గుతుంది. ఒత్తిడి మాయవమవుతుంది. అంతేకాకుండా చంటిచూపు మెరగవుతుంది. కేవలం 4 పదార్థాలతో తయారు చేయబడిన ఈ పానీయం శతాబ్దాల నాటి వంటకం. అమ్మమ్మ కాలం నాటి ఈ పదార్థాన్ని ఇలా చేసుకోని ప్రయత్నించండి. ఒక గ్లాసు పాలు, ఒక కప్పు సోంపు, ఒక కప్పు బాదం, చక్కెర అవసరం. సోంపు, బాదం, చక్కెర మిశ్రమం సహజంగా కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. కంటిచూపును మెరుగుపరుస్తుంది. బాదంపప్పులో విటమిన్ ఈ, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కళ్లకు మేలు చేయడమే కాకుండా రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. బాదం, పంచదార మిఠాయిలతో సోంపును కలపడం వల్ల కంటిచూపు మెరుగుపడుతుంది. ఈ విశ్రమంలోని ఔషధ గుణాలు కంటిశుక్లం, గ్లాకోమా వంటివి నివారిస్తాయి. సోంపు, బాదం, చక్కెర సమాన మొత్తంలో తీసుకోండి. దీన్ని కలిపి గ్రైండ్ చేసి గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకోవాలి. ఒక టేబుల్ స్పూన్ పొడిని గోరువెచ్చని పాలలో కలపండి. రాత్రి పడుకునే ముందు లేదా ఉదయం అల్పాహారంతో తీసుకోవాలి.

## మీ లంగ్స్‌ను సహజసిద్ధంగా డీటాక్స్ చేసుకోండి ఇలా



హెల్త్ న్యూస్,24 జనవరి (క్రాంతిన్యూస్ : శరీరంలోని వివిధ అంగాల్లో పేరుకుపోయే వ్యర్థాలు లేదా విష పదార్థాలను తొలగిస్తుండాలి. దీనినే డీటాక్సిఫికేషన్ అంటారు. లంగ్స్ డీటాక్స్ చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటాయి. లంగ్స్ దెబ్బతినకుండా నియంత్రించేందుకు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపేందుకు ఈ అలవాట్లు పాటించాలి. లంగ్స్ డీటాక్స్ చేయడం చాలా అవసరం. ఎందుకంటే శరీరంలో లంగ్స్ అతి ముఖ్యమైన అంగం. శ్వాస ప్రక్రియకు ఇదే మూలం. లంగ్స్‌లో సమస్య ఉంటే శ్వాసలో ఇబ్బంది ఏర్పడి ప్రాణాంతకం కావచ్చు. అందుకే అన్నింటికంటే ముఖ్యంగా లంగ్స్ హెల్తీగా ఉంచుకునేందుకు ప్రయత్నించాలి. ఎప్పటికప్పుడు లంగ్స్ డీటాక్స్ చేస్తుండాలి మీ డైట్‌లో ఎప్పుడూ పోషకాలు సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలుండేట్టు చూసుకోవాలి. ముఖ్యంగా తాజా పండ్లు, ఆకు కూరలు, ఆకుపచ్చని కూరగాయలు, తృణధాన్యాలు అధికంగా తీసుకోవడం వల్ల వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడగలవు. లంగ్స్ స్వెల్లింగ్ తగ్గిస్తాయి. వీలైనంతవరకూ ఫ్రై పదార్థాలు, ప్రోసెస్డ్ ఫుడ్స్ నిలిపివేయాలి లంగ్స్ డీటాక్స్ చేసేందుకు, సామర్థ్యం పెంచేందుకు అత్యుత్తమ పద్ధతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. ధూమపానానికి దూరంగా ఉండాలి. గతంలో ధూమపానం చేసి మానేసినవారు వ్యాయామం ద్వారా లంగ్స్ క్లీన్ చేయవచ్చు. లంగ్స్ డీటాక్స్ చేసేందుకు మరో అద్భుతమైన మార్గం హెర్బల్ టీ లేదా నిమ్మరసం. నిమ్మరసం, తేనె కలిపిన అల్లం టీ ఇందుకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు దోహదం చేస్తాయి. శొంఠి కూడా శ్వాస సంబంధ సమస్యల్ని నయం చేయగలదు. లంగ్స్ క్లీన్ చేయడంలో ఈ పదార్థాలు అద్భుతంగా ఉపయోగపడతాయి. అల్లం వెల్లుల్లి సూప్ బాగా పనిచేస్తుంది. దీని కోసం చిన్న చిన్న ముక్కలు చేసిన మాంసం, వెల్లుల్లి,మిరియాలతో సేవిస్తే బాగుంటుంది. లంగ్స్‌లో పేరుకునే విషపదార్థాలను బయటకు పంపిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు లంగ్స్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి. పసుపు మిరియాల పాలు మరో మంచి ప్రత్యామ్నాయం. ముఖ్యంగా చలికాలంలో పసుపు, మిరియాల పౌడర్ కలిపిన పాలు తాగడం వల్ల లంగ్స్‌లో పేరుకున్న టాక్సిన్స్ బయటకు వచ్చేస్తాయి. శరీరం మెటబోలిజం వేగవంతమౌతుందితరచూ దగ్గు, జలుబు సమస్య ఉంటే రోజూ పడుకునే ముందు ఆవిరి పడితే మంచి ఫలితాలుంటాయి. వేడి నీటిలో 3-4 చుక్కల కర్పూరం నూనె వేసి ఆవిరి పట్టాలి. దీని వల్ల ఛాతీ బిగుతుదనం నుంచి ఉపశమనం కలుగుతుంది. పల్మనరీ ఎడీమా నుంచి విముక్తి లభిస్తుంది. ధూమపానం అనేది లంగ్స్ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఇందులో ఉండే హానికారక రసాయనాలు లంగ్స్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. అందుకే లంగ్స్ ఆరోగ్యంగా ఉండాలంటే ధూమపానానికి దూరంగా ఉండాలి.

# గ్రామ సభలో అధికారులను నిలదీసిన బిజెపి నాయకులు...



కమలాపూర్, 24 జనవరి (క్రాంతిన్యూస్ ) :హనుమకొండ జిల్లా, కమలాపూర్ మండల కేంద్రంలో గ్రామసభలోని అధికార కాంగ్రెస్ పార్టీ మరియు బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లొల్లి భూతల పురాణం చూడడానికి వినడానికి గ్రామసభ పెట్టినరా అని ప్రశ్నించిన బిజెపి నాయకులు ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు స్వీకరించి ఆరు గ్యారెంటీ 66 అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు స్థానిక సంస్థల ఎలక్షన్స్ ముందు పెట్టుకొని మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనతో విసిగిల్లిన ప్రజలకు ఇకనైనా న్యాయం జరుగుతుందని చూస్తున్నటువంటి తరుణంలో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ కూడా అదే తరహాలో మోసం చేయాలని చూస్తుంది

ఇచ్చినటువంటి దరఖాస్తులను పరిశీలించి చదవడానికి ఎన్ని రోజులు అయితే ఇక ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చుడెప్పుడో రేషన్ కార్డులు ఇచ్చుడెప్పుడో ఆరు గ్యారంటీలు ఇచ్చుడెప్పుడో అని ప్రజలు చర్చించుకుంటున్నారు గ్రామసభల పేరుతో దరఖాస్తుదారుల పేర్లు చదివి ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఈ స్థానిక సంస్థ ఎన్నికలలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు కమలాపూర్ గ్రామ సభను ప్రజలు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ కలిసి ఆడుతున్న నాటకం చూస్తున్నారని దుయ్యబట్టారు... ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు కమలాపూర్ మండల మాజీ అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, మౌటం సంపత్, శనిగరపు సంపత్, బైరి రాజేష్, మొగిలిచర్ల రాజేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు..

# గాయంతో ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీస్ నుంచి తప్పుకున్న జోకోవిచ్..



స్పోర్ట్స్ న్యూస్, 24 జనవరి (క్రాంతిన్యూస్ ) :నోవాక్ జోకోవిచ్ అనూహ్య రీతిలో ఆస్ట్రేలియన్ ఓపెన్ నుంచి తప్పుకున్నాడు. అలెగ్జాండర్ జ్వెరేవ్‌తో సెమీస్ మ్యాచ్ ఆడుతున్న సమయలో అతను గాయపడ్డాడు. ఆ మ్యాచ్‌లో తొలి సెట్‌ను 7-6 స్కోరుతో జ్వెరేవ్ గెలుచుకున్న సమయంలో జోకోవిచ్‌కు గాయం తీవ్రమైంది. దీంతో ఆట నుంచి తప్పుకున్నాడు. జ్వెరేవ్ ఫైనల్లోకి ప్రవేశించాడు.

వాస్తవానికి 11వ సారి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకునే అవకాశాన్ని జోకోవిచ్ కోల్పోయాడు. మంగళవారం కార్లోస్ అల్కరాజ్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్ సమయంలో తన ఎడమ కాలికి అతను టేపు వేసుకున్నాడు. ఇవాళ ఫస్ట్ సెట్ పాయింట్ వద్ద నెట్ కావడంతో.. జోకోవిచ్ నెట్ వద్దకు వెళ్లి జ్వెరేవ్‌తో హ్యాండ్స్ షేక్ చేశాడు. మైదానం నుంచి వెళ్లిపోతూ ప్రేక్షకుల దిశగా థంప్స్ అప్ చూపిస్తూ వెళ్లిపోయాడు.

మరోవైపు రాడ్ లేవర్ ఎరినాలో ప్రేక్షకులు మాత్రం అరుపులతో జోకోవిచ్‌ను ఆటపట్టించారు. ఎవరైనా గాయపడితే, ఆ క్రీడాకారుడిని వేధించవద్దు అని జ్వెరేవ్ తెలిపారు. జర్మనీకి చెందిన జ్వెరేవ్ తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్‌పై కన్నేశారు. ఫైనల్లో సిన్నర్ లేదా బెన్ షెల్టన్‌తో జ్వెరేవ్ తలపడే అవకాశం ఉన్నది.

# రెండో ఇన్నింగ్స్‌లోనూ నిరాశే .. 28 రన్స్‌కే రోహిత్ శర్మ ఔట్..

స్పోర్ట్స్ న్యూస్ ,24 జనవరి (క్రాంతిన్యూస్ ):జమ్మూకశ్మీర్‌తో జరుగుతున్న రంజీ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో రోహిత్ శర్మ 28 రన్స్ చేసి ఔటయ్యాడు. కొన్ని ట్రేడ్‌మార్క్ షాట్లు కొట్టినట్లు కనిపించినా.. ఎక్కువ సేపు క్రీజ్‌లో నిలువలేకపోయాడు. భారీ ఇన్నింగ్స్ ఆడుతాడని ఆశించినా.. రోహిత్ తన



వికెట్‌ను చేజార్చుకున్నాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన టెస్టు సిరీస్‌లో పేలవంగా ఆడిన రోహిత్ ఇంకా ఆ లోటు నుంచి కోలుకోలేదు. తొలి ఇన్నింగ్స్‌లో 19 బంతుల్లో 3 రన్స్ మాత్రమే చేసి రోహిత్ ఔటయ్యాడు.

అయితే రెండో ఇన్నింగ్స్‌లో ఓ అర్ధశతకాన్ని బాదుతాడేమో అని భావించినా.. ఆ మైలురాయిని అందుకోలేకపోయాడు. ఉమర్ నాజిర్ బౌలింగ్‌లో సిక్సర్.. నబీ, యుధ్‌విర్ బౌలింగ్‌లో కొన్ని బౌండరీలు సాధించినా.. భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. దాదాపు దశాబ్ద కాలం తర్వాత రోహిత్ .. దేశవాళీ క్రికెట్‌లో ఆడుతున్నారు. నిజానికి రెండో ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లోనే రోహిత్ ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు.

రోహిత్ ఇచ్చిన రిటర్న్ క్యాచ్ బౌలర్ నజీర్ డ్రాప్ చేశాడు. ఒక్క రన్ వద్ద డ్రాప్ చేసినా.. 11 బంతుల్లో రోహిత్ 21 రన్స్ చేశాడు. ఆ తర్వాత జాగ్రత్తగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ మధ్య మధ్యలో బంతి బీట్ అవుతూనే ఉన్నాడు. రోహిత్ ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి. తాజా సమాచారం ప్రకారం ముంబై తన రెండో ఇన్నింగ్స్‌లో 22 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 86 రన్స్ చేసింది.

# చిన్న జాతర అని చిన్నచూపు వద్దు

**భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి.**

**భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం.**

**జాతర విజయవంతనికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి.**

**మంత్రులు కొండ సురేఖ, సీతక్క.**




ములుగు జిల్లా ప్రతినిధి,24 జనవరి క్రాంతిన్యూస్ : ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే మినీ మేడం జాతరపై సంబంధిత అధికారులు చిన్న చూపు వద్దని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం మంత్రలు కొండ సురేఖ , సీతక్క లు మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. అనంతరం రానున్న శ్రీ మేడారం సమక్క సారలమ్మ చిన్న జాతరకు పురస్కరించుకొని పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తాడ్వాయి ఐటి డి ఏ గెస్ట్ హౌస్ లో దేవాదాయ శాఖ కమిషనర్ ఈ. శ్రీధర్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ శభరీష్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ మినీ మేడం జాతరకు దాదాపు 40 భక్తులు అమ్మ వాళ్ళను దర్శించుకునే అవకాశం ఉందని, అమ్మ వాళ్ళని దర్శించుకున్న సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అంగరంగ వైభవంగా జరిగే మినీ మేడం జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మినీ మేడం జాతర అన్ని చిన్నచూపుకు చూడకుండా అన్ని శాఖల అధికారులు భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో నిమగ్నం కావాలని సూచించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య పనులు, గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు, నిరంతరం విద్యుత్ సరఫరా, త్రాగునీరు సరఫరా చేయాలని అన్నారు.మహా జాతర సందర్భంగా జరిగిన చిన్న చిన్న సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశం లో ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, అసిస్టెంట్ కమిషనర్ సునీత, ఈ ఓ రాజేందర్, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గరావు, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఐటిడిఎ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కీస్ X సబలెంక

స్పోర్ట్స్ న్యూస్ ,24 జనవరి (క్రాంతిన్యూస్ ):సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ అయిన ఆస్ట్రేలియా ఓపెన్‌లో మహిళల సింగిల్స్ ఫైనల్స్ బెర్తులు ఖరారయ్యాయి. హ్యాట్రిక్ టైటిల్ వేటలో ఉన్న డిఫెండింగ్ చాంపియన్ అరీనా సబలెంక.. టైటిల్ పోరులో అమెరికాకు చెందిన 19వ సీడ్ మాడిసన్ కీస్‌తో తాడోపేడో తేల్చుకోనుంది. టైటిల్ ఫేవరేట్లలో ఒకరిగా నిలిచి టోర్నీ ఆసాంతం దూకుడుగా ఆడిన పోలండ్ అమ్మాయి ఇగా స్వియాటెక్‌కు సెమీస్‌లో అనూహ్య షాక్ తగిలింది. కీస్‌తో హెూరాహెూరీగా జరిగిన పోరులో రెండో సీడ్ స్వియాటెక్.. 7-5, 1-6, 6-7 (8/10)తో పరాజయం పాలైంది. టోర్నీలో ప్రత్యర్థికి ఒక్క సెట్ కూడా కోల్పోకుండా సెమీస్‌కు చేరిన ఈ పోలండ్




భామకు కీస్ ఊహించని షాకులిచ్చింది. తొలి సెట్ మొదటి గేమ్ గెలుచుకున్న కీస్ కొద్దితేడాతో ఆ సెట్‌ను కోల్పోయినప్పటికీ ఆ తర్వాత బలంగా పుంజుకుంది. రెండో సెట్‌లో స్వియాటెక్ ఆటలు సాగలేదు.

ఇద్దరు తలా ఓ సెట్ నెగ్గడంతో మ్యాచ్ నిర్ణయాత్మక మూడో సెట్‌కు దారితీసింది. చివరి సెట్‌లో ఈ ఇద్దరూ నువ్వానేనా అన్నట్టుగా పోరాడి మ్యాచ్‌ను టైబ్రేక్‌కు తీసుకెళ్లారు. ఇక టైబ్రేక్‌లో ఒకరికి మించి ఒకరు ఆధిపత్యం చెలాయిస్తూ ఒక్కో పాయింట్‌ను కూడగట్టుకుని విజయం దిశగా సాగారు. అయితే 8వ పాయింట్ తర్వాత వరుసగా రెండు పాయింట్లు దక్కించుకున్న కీస్.. ఏడేండ్ల సుదీర్ఘ విరామం (2017లో యూఎస్ ఓపెన్ ఫైనల్) తర్వాత గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్ చేరడం ఆమెకు ఇదే తొలిసారి. మ్యాచ్‌లో కీస్ 7 ఏస్‌లు, 36 విన్నర్లు కొట్టింది. ఏడు డబుల్ ఫాల్ట్స్ చేసిన స్వియాటెక్.. 40 అనవసర తప్పిదాలతో మ్యాచ్‌ను చేజార్చుకోవడంతో ఆస్ట్రేలియా ఓపెన్ గెలవాలన్న తన కలను మరో ఏడాదికి వాయిదా వేసుకోవాల్సి వచ్చింది.

హ్యాట్రిక్ టైటిల్‌కు అడుగు దూరంలో..

మరో మ్యాచ్‌లో ఒకటో సీడ్ సబలెంక..6-4, 6-2తో బడోస (స్పెయిన్)ను ఓడించి ఈ టోర్నీలో వరుసగా మూడో సారి ఫైనల్ చేరింది. మొదటి సెట్‌లో వరుసగా రెండు గేమ్స్ గెలుచుకున్న బడోస ఆ తర్వాత జోరు కొనసాగించలేకపోయింది. ఆరంభంలో తడబడ్డా మ్యాచ్‌ను తన నియంత్రణలోకి తెచ్చుకున్న సబలెంక ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. కాగా ఫైనల్‌లో గెలిచి సబలెంక హ్యాట్రిక్ సాధిస్తే.. మార్టినా హింగిస్ తర్వాత ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను 1997-99 తర్వాత వరుసగా మూడు సార్లు గెలిచిన తొలి మహిళా ప్లేయర్‌గా నిలుస్తుంది.




# క్లాస్‌కు డుమ్మా కొట్టి ఆడిటోరియంలో డ్యాన్స్ చేసేదాన్ని..



మూవీ న్యూస్, 24 జనవరి (క్రాంతిన్యూస్ : తెలుగు, తమిళం, మలయాళ, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న నటీమణుల్లో ఒకరు సాయిపల్లవి . ఈ భామ తాను చదువుకున్న కోయంబత్తూరులోని ఎవిలా స్కూల్ వార్సికోత్సవాన్ని ముఖ్యఅతిథిగా హాజరైంది. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను షేర్ చేసుకుంది ఈవెంట్‌లో సాయిపల్లవి మాట్లాడుతూ.. నేనిక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది. కేవలం నా జ్ఞాపకాల వల్ల మాత్రమే కాదు.. నా స్కూల్ టైంలో ఎక్కువగా ఈ ఆడిటోరియంలోనే ఉండేదాన్ని. క్లాస్‌కు డుమ్మా కొట్టి.. ఇక్కడికొచ్చి డ్యాన్స్ చేసేదాన్ని. నేను చాలా ఇంటెలిజెంట్ స్టూడెంట్‌నని మీరనుకుంటున్నారని నాకు తెలుసు. నేను కేవలం అటెండెన్స్ ఇచ్చేసి.. ఇక్కడే రోజంతా ప్రాక్టీస్ చేసేదాన్ని. కానీ అప్పుడు నాకా విషయం తెలియదు.. నాకిప్పుడు తెలిసిందేంటంటే.. నిజానికి నేనేం చేస్తున్నానో టీచర్లకు బాగా తెలుసు. వాళ్లు అలా చేయడం వల్ల చాలా యంగ్ ఏజ్‌లోనే నాకు స్టేజ్ ఫియర్ పోయింది. నేనిక్కడి దాకా వచ్చేందుకు నాకు సపోర్ట్‌గా నిలిచారంటూ చెప్పుకొచ్చింది.సోషల్ మీడియాలో ఆందోళన కలిగించే విషయాలు చాలా ఉన్నాయి. నేను చిన్నప్పుడు ఉన్నదానికంటే ఇప్పుడు చాలా ఎక్కువ విషయాలు మన దృష్టి మరల్చుతున్నాయి. మీరు నిజంగా ఎవరో తెలుసుకోవడానికి మీతో మీరు సంభాషించుకోవాలని సూచించింది సాయిపల్లవి.ఇష్టంగా డ్యాన్స్ చేయడం, మెడిసిన్ చేయడం, మంచి మనిషిగా ఉండటం అంటే ఏమిటో తెలుసుకోవడం, క్రమశిక్షణ వల్ల నాకు లభించిన ప్రతిదాన్ని నేను పొందుతాను. పిల్లలతో నా పంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ ఏడాది చివరలో మళ్లీ స్కూల్‌కు వస్తాను.. అని చెప్పింది సాయిపల్లవి.

# ప్రతి దాన్ని చివరిదిగా భావించే దశలో ఉన్నా..



మూవీ న్యూస్,24 జనవరి (క్రాంతిన్యూస్ ):తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు మళ్లీ చాలా కాలం తర్వాత బిజీగా మారిపోయారు. వరుస ఈవెంట్స్‌లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే, జీవితంలో ప్రతి దాన్ని చివరిదిగా భావించే దశలో తాను ఉన్నానని సామ్ తాజాగా తెలిపారు.

ఈ మేరకు ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. సాధారణంగా ఉండే సినిమాలను ఎన్నో అంగీకరించొచ్చన్నారు. తాను మాత్రం కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. వంద శాతం నమ్మితేనే ఆ పాత్రలను చేస్తానని, లేకపోతే చేయలేనని తెలిపారు. సవాలుగా అనిపించే పాత్రలనే ఎంపిక చేసుకుంటున్నట్లు వెల్లడించారు. రాజ్ అండ్ డీకే ఎక్కువగా సవాలుగా అనిపించే పాత్రలనే రూపొందిస్తున్నారని.. వారితో వర్క్ చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉంటుందని సామ్ చెప్పుకొచ్చారు. గొప్ప సినిమాలో నటించాననే ఫీల్ రాకపోతే వర్క్ చేయలేనని సామ్ వివరించారు.

# యశ్ ‘టాక్సిక్’లో నయనతార.!




మూవీ న్యూస్, 24 జనవరి (క్రాంతిన్యూస్ ) :‘కేజీఎఫ్’ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కన్నడ స్టార్ హీరో యష్ చేస్తున్న చిత్రం ‘టాక్సిక్’ . యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీన్‌ఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే యష్ బర్త్‌డే పీక్ అంటూ గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికగా నయనతార నటిస్తున్నట్లు కన్ఫర్మ్ అయ్యింది. ఈ విషయాన్ని బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించాడు.

అక్షయ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం యష్‌తో టాక్సిక్ సినిమాలో నటిస్తున్నాను. ఈ సినిమాలో నయనతార కూడా ఉంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ నుంచి అంతకంటే ఎక్కువ వివరాలను వెల్లడించలేను. మిగతా సమాచారం అంతా దర్శకురాలు గీతూ మోహన్ దాస్ వెల్లడిస్తుంది అంటూ చెప్పుకోచ్చాడు. దీంతో యష్ సరసన నయన్ నటిస్తుండటంతో వీరిద్దరి కెమిస్ట్రీ ఎలా ఉండబోతుందని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం సమ్మర్ కానుకగా.. ఏప్రిల్ 10న కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# గంగూలీ బయోపిక్ చేయనున్న బాలీవుడ్ నటుడు.!

మూవీ న్యూస్,24 జనవరి (క్రాంతిన్యూస్ ): టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ జీవిత చరిత్ర ఆధారంగా ఓ సినిమా రాబోతుందని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీలో దాదా పాత్రలో ప్రముఖ బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావు నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి రాజ్ కుమార్ రావుని సంప్రదించగా.. అతడు ఓకే చెప్పినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని లవ్ ఫిల్మ్స్ తెరకెక్కించనుండగా.. విక్రమాదిత్య మొత్వానీ దర్శకత్వం వహించనున్నాడు. మరోవైపు ఇప్పటికే పారిశ్రామిక వేత్త శ్రీకాంత్ బయోపిక్‌లో నటించిన రాజ్ కుమార్ రావు దాదా బయోపిక్‌లో నటిస్తే ఎలా ఉంటాడో అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.



Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com